ఆధునిక ప్రపంచ సమస్యల పరిశీలనకై మార్క్సిస్టు పండితసభ సమాలోచనలు

ప్రభుత్వ - గుత్త పెట్టుబడిదారీ విధానం; సామ్రాజ్యవాదుల 'సంఘటన'; శ్రామికవర్గ స్థానం అనే అంశాలపై సమీక్ష

క్రిస్టినల మాస్కోలో అంతర్జాతీయ మార్క్సిస్టు పండితుల మహాసభ ఒకటి జరిగింది. 'మాస్కో' మాట వినపడగానే ఏదో ఒక పాతకం అంటగట్టడానికి అలవాటుపడ్డ పశ్చిమ రాజ్యాల పత్రికలు కొన్ని, ఇది-ఉమ్మడి మార్కెట్టుమీద యుద్ధం ప్రకటించడానికి హుటా హుటి ఏర్పాటు చేసిన రహస్య సమావేశమంటూ గాలిదుమారం లేవనెత్తాయి. నిజానికి ఇందులో రహస్యమూ లేదు; ఇంద్రజాలమూలేదు ఇటువంటి మహాసభ జరగటం ఇదే మొదలూ కాదు సిద్ధాంతానికీ, ఆచరణకీ సంబంధించిన ప్రధాన సమస్యలపై సహచరులుగా పరస్పరం చర్చించుకోడానికి అంతర్జాతీయ మార్క్సిస్టు పండితుల సభలు జరగడం సంప్రదాయంగా వస్తున్నది

ఇదివరకు మాస్కో, ప్రాగ్, బెల్గ్రేడ్, బుఖారెస్టు మొదలైన నగరాల్లో ఇటువంటి సభలు జరిగాయి.

ప్రధాన సమస్యలపై ఎప్పుడూ ఏకాభిప్రాయం ఏర్పడుతున్నా, పరిష్కారం కావలసిన సమస్యలన్నిటి మీదా ఒకే ఒక సభ సమగ్ర చర్చ జరపటానికి పోవటంవల్లా, జీవితం ఎప్పటికప్పుడు కొత్త సమస్యలను పోటెలుపరిస్తుండడం మూలంగా - వాటికి మార్క్సిస్టు తత్వం పరిష్కారమార్గాన్ని చూపెట్టితీరవలసి ఉండటం వల్లా ఇటువంటి సమావేశాలు ఆవశ్యకమౌతున్నాయి.

పశ్చిమ రాజ్యాలు తమ ప్రచారంచే ప్రజల్ని నమ్మించడానికి పాటుపడుతున్నట్టు మార్క్సిజ మనేది బూజు పట్టిన సిద్ధాంతాల కుప్పగా ప్రచారం చేయటం వల్ల, మార్క్సిజం పుట్టి నూరేళ్ళయినా, జీవితం నుంచి ఉద్భవిస్తున్న భావాల ప్రాధాన్యప్రశ్నలకు సత్తువ అనుభవాలతో పరిపుష్టమవుతుండటం వల్ల నిత్య యౌవనమనేది మార్క్సిజానికి ఒక లక్షణంగా ఉంటున్నది.

పశ్చిమ కమ్యూనిస్టు - కార్మికోద్యమాలకు సంబంధించిన శాఖోపశాఖల సమస్యల ఆలోచన- ప్రయత్నాల ద్వారా మార్క్సిజంలోనే నాభివృద్ధి చెందుతోంది. దీంట్లోనే మార్క్సిజం యొక్క మహా తత్వజీవక శక్తికీ, ఆకర్షణకూ గలమూల కారణం ఇమిడివుంది. ఒకానొకప్పుడు పెట్టుబడిదారీ సిద్ధాంతవేత్తలు మార్క్సిజం వ్యాప్తి చెందకుండానూ, అభివృద్ధి చెందకుండానూ అడ్డుకోవాలనిలక్ష్యం పయత్నించేశారు. నేడు వారు దీన్ని లెక్కలోకి తీసుకోక తప్పటం లేదు. అందుకనే పెట్టుబడిదారీ విధానాన్ని గురించి మాట్లాడే వారందరూ కమ్యూనిజం జైత్రయాత్రను చూచి చాలామథనపడుతున్నట్లు నిత్యం ఏదో ఒకొక్క దృష్టాంతం మనకు కన్పడుతూ వుంటుంది.

ఆగస్టు 27 నుంచి సెప్టెంబరు 3 వరకూ మాస్కోలో జరిగిన యీ చర్చల్ని - ప్రపంచ ఆర్థిక విషయాల అంతర్జాతీయ సంబంధాల శాస్త్రపరిశోధకులు చెందిన సోవియట్ అకాడమీ వారూ శాంతి - సోషలిజం సమస్యల పత్రిక (వరల్డ్ మార్క్సిస్టురివ్యూ) వారూ ప్రారంభించారు.

20 దేశాలకు చెందిన మార్క్సిస్టు పండితులు ఈ మహాసభలో పాల్గొన్నారు. పెట్టుబడిదారీ దేశాల కార్మికోద్యమాల్లో కాకలుతీరిన ప్రముఖ వ్యక్తులు టింబర్ (కెనడా), హెరిబిక్ స్టన్ (అమెరికా), ఎమిలియోసిరిసి, యూగినియో పెగ్గియో (ఇటలీ), హెన్రీజోర్డయిన్, హెన్రీ క్లాడ్ (ఫ్రాన్స్), పీరిజోయ్ (బెల్జియం), జావాన్ గోమెజ్ (స్పెయిన్), టి. వాటాబాబీ (జపాన్), సామ్ఆరోనోవిచ్, జాన్ ఈటన్ (బ్రిటన్) మొదలైన వారూ (ఇందులో కొందరు పెట్టుబడిదారీ ఆర్థిక - రాజకీయ సమస్యల అన్వేషణలో గణనికెక్కినవారు), సోషలిస్టు దేశాలకు సంబంధించిన యస్. కుజిన్‌స్కీ, డిమిట్రి సొకోలోవ్ (పోలండు), జోహాన్ స్మిట్జ్ (తూర్పు జర్మనీ) టోడోర్ వ్లాడిగెరోవ్ (బల్గేరియా), పీటర్ టాఫెర్ (చెకోస్లావేకియా) జార్జి గోంక్లోవ్ (హంగరీ), బార్బు జహరిస్కా (రుమేనియా), తదితరులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

"ఆధునిక పెట్టుబడిదారీవిధానానికి సంబంధించిన ముఖ్య సమస్యలు" అనే అంశాన్ని ప్రధానచర్చనీయంగా తీసుకొని దాన్ని మళ్ళీ (1) ప్రభుత్వ - గుత్త పెట్టుబడిదారీవిధానం, (2) సామ్రాజ్యవాదుల "సంఘటన" (3) శ్రామికవర్గ స్థానం అనే మూడు విభాగాలుగా విడదీశారు.

సోవియట్ శాస్త్రవేత్త, ఎ. అస్టమాన్యాన్ ప్రారంభోపన్యాసమిచ్చారు. ప్రపంచ ఆర్థిక సమస్యల పరిశీలకు వారు సామ్రాజ్యవాదుల "సంఘటన"మీద థీసిస్ ప్రవేశపెట్టారు. అలాగే వివిధ దేశాలకు చెందిన అనేకమంది ప్రతినిధులు తమ ఉపన్యాస ప్రతులను ముందుగానే తయారుచేసి పంపారు. అందువల్ల ఫలవంతమైన, అత్యంతాసక్తిదాయకమైన చర్చలు జరగడానికి వీలయింది.

* * *

సిద్ధాంత రీత్యానూ, ఆచరణ రీత్యానూ అధిక ప్రాముఖ్యం గల ప్రభుత్వ - గుత్త పెట్టుబడి దారీ విధానంపై ప్రారంభ సమావేశాల్లో చర్చ జరిగింది.

"ప్రభుత్వ - గుత్త పెట్టుబడిదారీ విధానాన్ని సక్రమంగా అవగాహన చేసుకోకుండా, దాని పాత్రనూ, పలుకుబడినీ పరిశీలించకుండా సామ్రాజ్యవాద ప్రపంచంలో ఏ ఒక్క ప్రధాన ఆర్థిక - రాజకీయపరిణామాన్ని సరిగా చేజేసి చేయలేము. అలాగే పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోయడానికీ, సోషలిజం పరివర్తనను ప్రభుపరచడానికీ జరిగే పోరాటంలో కార్మికోద్యమ వ్యూహం— ఎత్తుగడలను కూడా సరిగా అందనా చేయలేము..." అని సోవియట్ శాస్త్రవేత్త అస్టమన్యాన్ వక్కాణించారు.

ఆర్థిక పెట్టుబడి అధికారంలో వున్నంతకాలం, బ్రహ్మాండమైన గుత్త సంస్థలద్వారా జాతిదోపిడీని అధికం చేయడం, వాటికి మరింత విశ్వరూపయా అధికారమూ సమకూర్చి పెట్టడం- ఇది ప్రభుత్వ ఆర్థిక వ్యవహారం.

మహాసభలో మాటాడిన వక్తలు చాలమంది ప్రభుత్వజోక్యం ఒక దేశానికి - మరో దేశానికి, ఒక కాలానికి - మరో కాలానికి మారుతూ వస్తుందనీ, ఒక దేశంలోని జాతీయకరణకు సోషలిస్టు స్వభావం ఉండజాలదు. ఏనప్పటికీ గుత్తసంస్థలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలోయీజాతీయకరణనినాదం శక్తివంతమైన ఆయుధ మౌతున్నది. పెట్టుబడిదారీ దేశంలో ఏనాడో, జాతీయకరణ అనేది వ్యక్తిగత ఆస్తికి సంబంధించిన స్తంభాలను కూలదోయగలదనే నమ్మకంతో, ఆర్థిక - పారిశ్రామికాధిపతులు విధిగా జాతీయకరణను వ్యతిరేకిస్తారు. అందుకనే మితవాద సోషలిస్టులు జాతీయకరణ నినాదానికి స్వస్తి చెప్పారు. కాని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాతంత్ర ఉద్యమానికి సంబంధించిన కార్యక్రమంలో ఇది ప్రధానాంశమయింది. గుత్త సంస్థల ఆర్థిక - రాజకీయాధికారాన్ని అట్టుపెట్టడానికి జరిగే పోరాటంలో కార్మికవర్గం ఆర్థిక విధానానికి సంబంధించిన ఒక విభాగాల జాతీయకరణను ఉపయోగించుకోగలదు. అంతేకాదు; నిర్దిష్ట పరిస్థితులలో జాతీయకరణ అనేది ఒక్క కార్మికవర్గానికే కాకుండా, రైతాంగానికీ, పట్టణ మధ్యతరగతికీ, చిన్న వ్యాపారస్తుల కూడ లాభదాయకమైనట్టిది. ఇది, ప్రజాతంత్ర సంస్కరణ కోసం పనిచేసే గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక విస్తృత సమ్మేళనానికి దృఢతరమైన పునాది తయారు చేయగలదు; కార్మికవర్గానికీ, కార్మికులు పెద్ద రాజకీయ పలుకుబడి చేకూర్చగలదు; సోషలిజానికి పరివర్తనను సన్నద్ధం చేయటం కోసం మరింత ప్రజాతంత్రమైన ఆర్థిక యాజమాన్యం ఏర్పడగలదు.

యస్. మెన్షికోవ్

మరో కాలానికీ మార్పు చెందుతూ ఏయే నిర్దిష్ట రూపాల్లో వుండేదీ వివరించారు. ఎన్ని అవతారాలెత్తినా, ప్రభుత్వ ఆస్తిలేక జాతీయకరణ, ప్రభుత్వ వ్యాపారంలేక క్రమబద్ధమైన విదేశీవ్యాపారం, బడ్జెట్ బిస లేక ద్రవ్యవిధానం, ప్రభుత్వ పెట్టుబడులు లేక ప్రభుత్వ కొనుగోలు - వీటిలో ఏ రూపం ధరించినా ప్రభుత్వ గుత్త పెట్టుబడిదారీ విధానమనేది సర్వత్రా ఒక్కటే.

పెట్టుబడిదారీ ఆర్థిక చక్రంలో ప్రభుత్వ నియంత్రణలు కలిగే ప్రభావంపై జరిగిన చర్చలు చాల ఆసక్తికరంగా వున్నాయి. అనేక దేశాల్లో జాతీయం చేయబడిన పరిశ్రమలు మొత్తం ఉత్పత్తిలో చాలగణనీయమైన భాగాన్ని ఉత్పత్తి చేస్తున్నాయి; కొన్ని సందర్భాల్లో మొత్తం సాంఘికోత్పత్తిలో ప్రభుత్వ కొనుగోలు 20శాతానికీ, అంతకు పైబడికూడా ఉంటోంది. మొత్తం పెట్టుబడుల్లో ప్రభుత్వ పెట్టుబడులు 35-40 శాతం దాకా వుంటున్నాయి. కింతో వ్యాపార సాధనాలుకూడా మారుతున్నాయి.

ఆవృత్త ఆర్థిక పరిణామం—అంటే వాణిజ్య వికాసమూ, మాంద్యమూ ఆవృత్తం కావడం—పెట్టుబడిదారీ వ్యవస్థలక్షణం. అయితే, ఇది ఆవృత్త మయ్యే రూపాలూ, దాని సాధనాలూ మారుతుంటాయి. పెట్టుబడిదారీ స్వవస్థవ్యవహారం చేపరిస్థితులు, సాంకేతిక అభివృద్ధిస్థాయి, పెట్టుబడిదారీ ఆస్తి పరిణామం—వీటిపై అది, ఆధారపడి ఉంటుంది.

ఆధునిక చక్రంలోని విశిష్టతలకు ప్రభుత్వ గుత్త పెట్టుబడిదారీవిధానం పెంపొందడమే కారణం కాకుండా, సోషలిస్టు వ్యవస్థ పలుకుబడి పెరగటం, మధ్యంగల సన్నిహిత సంబంధం సంపూర్ణంగా వెల్లడయింది. యూరప్ ఉమ్మడి మార్కెట నేది సోషలిస్టు దేశాలకూ, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ దేశాలకూ, పశ్చిమ యూరప్ శ్రామికజనానికీ వ్యతిరేకంగా, మొనగాడిలా వుండనడం నిస్సందేహం కాని శక్తివంతమైన ఆర్థిక ప్రతిపత్తికలు లేనప్పుడు ఇటువంటి విదేశాంగ విధానం అమలు జరగటం కష్టం. కాగా, ఆ ప్రతిపత్తికలు ఇప్పుడొక రూపం తీసుకొన్నాయి.

అందులో మొదటిది ఉత్పాదక శక్తుల అభివృద్ధి చెందిన ఫలితంగా అంతర్జాతీయతలో ఏర్పడ్డ నూతన దశ. త్వరితగతిని జరుగుతున్న సాంతికాభివృద్ధి మార్కెట్లను బాగా విస్తృతంచేసి, అంతర్జాతీయ ప్రత్యేక పరిశీలనలను పెంపొందించడానికి తోడ్పడుతుంది. ఈ పరిణామాలు పెట్టుబడిదారీ విధానం క్రింది కెరిలేక పోవడం, అభివృద్ధి నిరోధక స్వభావం పొందుతాయి. అనేక పశ్చిమయూరప్ దేశాల్లోని ఆర్థికశక్తులు సమ్మేళనమయిన సామ్రాజ్యవాదుల "సంఘటన" అట్టి వాటిలో ఒకటి.

ఈ గుత్త సమ్మేళనాన్ని ప్రేరేపిస్తున్న మరొక ముఖ్యాంశం, పాథమికంగా మూడు రెండున అంతర్జాతీయ పరిస్థితి. సోషలిస్టు అభివృద్ధి అనేది, సోషలిజంతోటి శాంతియుతి ఆర్థిక పోటీలో తప్పనిసరిగా ఓటమిని వాయిదా వేయడం కోసం పాశ్చాత్య దేశాలు పెట్టుబడిదారీ విధానంలోకి కొత్త రక్తం ఎక్కించే మార్గాలూ, పాథనాలూ అన్వేషించేలా చేస్తోంది

ఈ సందర్భంలో ఒక గమ్మత్తు జరిగింది. మార్క్సిస్టు పండితే మహాసభలో ఉమ్మడి మార్కెటు పై కమ్యూనిస్టుల కంగారును పతిబింబించే చర్చలు జరుగుతున్నట్లు పాశ్చాత్య పత్రికలు చేసిన వ్యాఖ్యానాలు చదివి వినిపించేసరికి హాలంతా ఒక్కసారి పెట్టున నొల్లుమని నవ్వింది. ప్రతినిధుల మనోభావాలను పిల్లడినూ తన అంతర్జాతీయ వ్యాఖ్యానంలో శాస్త్రవేత్త ఆస్టుమాన్యాన్ ఇలా అన్నారు:

"ఉమ్మడిమార్కెటు ఉద్భవించటం వల్ల కంగుతిన్నది మనం కాదు. వారే (అనగా పాశ్చాత్య దేశాలు). ఉమ్మడి మార్కెటువల్ల భయపడిందిమనం కాదు. సోషలిజం విజయాలను చూచి భయపడ్డవారే. సోవియట్ గమ్యాన్నీ, సోషలిస్టు శిబిరంగానీ ఉమ్మడి మార్కెటును చూచి భయపడవలసిన అవసరమేమీ లేదు. అది మన అభివృద్ధిని అరికట్టనూ లేదు; పెట్టుబడి దారీ విధానాన్ని కాపాడనూలేదు."

సామ్రాజ్యవాదుల "సంఘటన" అనేది గుత్త పెట్టుబడి విభజన, మార్కెట్ల పునర్విభజన అనే వాటి కొత్త రూపమని ప్రతినిధులు వక్కాణించారు. అంతర్జాతీయంగా వెనకేసుకుపోయిన పెట్టుబడి, ప్రభుత్వ గుత్తపెట్టుబడిదారీ విధానం అభివృద్ధి పొందడం- కేవలం వీటివల్లనే "సంఘటన" ఉద్భవించలేదు. కాగా, సోషలిస్టు ప్రపంచ వ్యవస్థ వృద్ధి పొందడంవల్ల ప్రపంచ మార్కెట్టులో ఏర్పడ్డ కొత్త పరిస్థితులూ, వలస రాజ్యాల విచ్ఛిత్తీ కూడ ఇందుకు కారణం. ప్రపంచ గుత్తసంస్థల శక్తి క్షీణించటంతో నూతన పరిస్థితులకనుగుణంగా పారిశ్రామిక సామ్రాజ్యవాద శక్తులు తమ్మను సరికొత్త ప్రయత్నమే ఈ 'సంఘటన'.

ఇట్టి సంఘటనవల్ల పెట్టుబడిదారీ ఆర్థికాభివృద్ధికి ఎటువంటి లాభం చేకూరుతుంది? అనే ప్రశ్న ఆసక్తిదాయకమయిన చర్చనీయాంశమై, ఉమ్మడి మార్కెటుకు సంబంధించిన ఒక ప్రాథమిక సమస్యపై ప్రతినిధులంతా ఒకేవైఖరి కలిగిఉండడానికి ఎంతో సహాయపడింది. అనేక పెట్టుబడిదారీ దేశాలజాతీయ ఆర్థికవిధానాలలోనుంచి ఒక్క

కానుక

దేశము విజ్ఞతన్ విడచితెల్పగ రానటువంటి మాధ్యమన్
పాశమునందు జిక్కువడి పాయని దుఃఖము నొందుచుండగా
ఆశను గొల్పుచున్ రచన లాంధ్రుల కిచ్చెను ఆ సురావు శ్రీ
వేశలమైన నూక్తిసుధ వెల్లువ ద్రావిగడింప భాగ్యమున్.
వందన వేలు పొత్తములు వ్రాసినయంతనె కీర్తిరాదయా
పందెము గెల్చునాకవిత పద్య మొకద్యమొ గేయమో కళా
సుందరమున్న చోనగల సక్కగ వ్రాసియు అచ్చరాళలా
నందము గూర్చగా కృతుల నవ్యతనిచ్చిరి యాంధ్రజాతికిన్.
శబ్దమద్దంబు చంద్రుండు చంద్రికయును
కలిసియున్నట్లు సంఘమ్ము కవియు మిత్ర
ధర్మలక్ష్యమ్ము పాటింప ధన్యతగను
వసుధ నెల్లెడ శోభిమ్మవటలునయ్య.

శ్లో॥ భాషోద్యానే కవిశ్రేష్ఠో గురజాడ ప్రియోవరః
చుకూజసంఘ సంస్కార నవ్యగీతం కలస్వనైః

తా॥ సాహితీవనములో "గురజాడ" అను కోకిల సంస్కారముగల గీతములను మధురముగా గానము చేసెను.

— శ్రీ జాస్తి వేంకటనరసయ్య.

Soviet Foreign Policy

Basic Acts and documents of the Supreme Soviet of the U.S.S.R. 1956—1962.

Throughout its history the Soviet State has been constantly guided by Lenin's principle of peaceful co-existence of states with different social systems; it has always consistently pursued a policy of peace, friendship and the development of mutually beneficial economic and cultural relations with all countries.

The basic Acts and documents of the Supreme Soviet, contained in this Book are a positive proof for this.

Price: **Re. 1-44**

Available at:

Visalaandhra Publishing House, Vijayawada-4
Visalaandhra Sales Depot, Besant Road, Vijayawada
People's Book House, Nehru Road, Hyderabad.

ప్రకటన

కృష్ణానదిలో యీ దిగువ నుదహరించిన ప్రదేశములలోని ఇసుక త్రవ్వి తీసుకొను హక్కును ఆయా ప్రదేశములు కడురుగా తెలుపబడిన తేదీలలో వేలం చేయబడును.

కాలు, కాలపరిమితి : *30—6—1963 వరకు*

కృష్ణానది ఎడమగట్టు

ప్రదేశము (1)	తేదీ (2)	కాలము (3)	వేలంచేయుస్థలం (4)
1. ఆనకట్ట ఎగువ గుంటూరుజిల్లా మరియు, కృష్ణాజిల్లాలలోని భాగం ఇబ్రహీంపట్నంవరకు		2 గంటలు	
2. ఆనకట్ట దిగువభాగం, విజయవాడ మున్సిపల్ సరిహద్దులో మరియు, పటమట - ఎనమలకుదురు గ్రామ సరిహద్దులలో	4-10-62	మధ్యాహ్నం	శీతానగరంలోకు
3. శీతానగరము, పాతూరు మరియు గుండిమెడ సరిహద్దులలో	డిటో	డిటో	బంపరు లాకు
4. చిర్రావూరు, రామచంద్రపాలెం, గొడవర్రు, పెదకొండూరు, వల్లభాపురము, మున్నంగి, పిడపర్రు, కొల్లిపర గ్రామ సరిహద్దులలో	5-10-62	డిటో	శీతానగరము లాకు
5. అన్నవరము, చిలువూరు, ఈపూరు, కొల్లూరు, దోనేపూడి, వెల్లటూరు, పెదపులివర్రు సరిహద్దులలో	10-10-62	డిటో	రామచంద్రపాలెం ఇన్‌స్పెక్షన్ బంగళా
6. ఓలేరు, సూర్యోట, చోడాయిపాలెం, పిరాట్‌లంక, అడవిపాలెం గ్రామ సరిహద్దులలో	15-10-62	డిటో	కొల్లూరు లాకు
7. పెదపులిపాక, చోడవరం, మద్దూరు, కొయ్యూరు, వల్లూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, దేవరపల్లి గ్రామ సరిహద్దులలో	16-10-62	డిటో	పెనుమాడి స్టోరు షెడ్
8. గురివిందపల్లి, మధునాపురం, ఐలూరు, అయినాపురం, లంకపల్లి, శ్రీకాకుళం, పెనివోలు, నిమ్మగడ్డ, నడకుదురు గ్రామ సరిహద్దులలో	22-10-62	డిటో	వల్లూరు
9 ఎ) పులిగడ్డ, కొక్కిలిగడ్డ, మోపిదేవి, ఆకొల్లు, పెదకళ్లిపల్లి నుంచి చివర వరకున్నూ; (బి) కొత్తపేట, విశ్వనాథపల్లి, పిట్లంక, సాలెంపాలెం, ఉల్లిపాలెం, హంసలదీవి, ఎడంక, వాసూరు, శాగాయలంక, కొత్తపల్లి, ఏటిమొగ, ఎదురుమెండి గ్రామ సరిహద్దులలో	23-10-62	డిటో	శ్రీకాకుళం బంగళా
	30-10-62	డిటో	పులిగడ్డ ఇన్‌స్పెక్షన్ బంగళా

సరా: వేలంలో పాడవలచినవారు యీ దిగువ షెడ్యూలు ప్రకారం ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలెను. ఇతర వివరములు పాట కాలమందు తెలియపర్చబడును.

షెడ్యూలు: 1, 2 (ఒకటి, రెండు) అయిటములకు రు. 1000/- (వెయ్యి రూపాయలు) మాత్రం ధరావతు చెల్లించవలెను.
3 నుంచి 9 (a & b) అయిటములకు రు. 100/- (వంద రూపాయలు) మాత్రం ధరావతు చెల్లించవలయును.

(సం.) తన్నీరు లఘుపతిరావు,
అసిస్టెంటు ఇంజనీరు, ఆర్. సి. సబ్ డివిజను.

పిల్లల అంటువ్యాధులు: జెకోస్లావేకియాలో వాటిని అరికట్టే పద్ధతులు

ఆధునిక వైద్యశాస్త్రం, గత 25 సంవత్సరములలో, యితర శాస్త్రములకన్నా, అనేక విధములుగా అభివృద్ధి సాధించింది అని చెప్పుకోవటం సాహసం కాదు. అంటువ్యాధులను గురించిచదువులోను, అరికట్టడంలోను, చికిత్స చేయడంలోను అనేక ఘన విజయాలు సాధించింది. జెకోస్లావేకియా దేశం, కొద్ది సంవత్సరాల లోనే కొన్ని విషయాలలో అభివృద్ధి పొందిన యితరదేశాలతోపాటు సమానంగానూ, మరికొన్ని విషయాలలో ఎక్కువగానూ అభివృద్ధి సాధించింది.

ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ప్రకారం, 1959 సంవత్సరంలో పిల్లల మరణసంఖ్య 1921-25 సంవత్సరాలకన్నా చాల తగ్గింది. అంటువ్యాధులను అరికట్టడంలో, వారు తీసుకున్న చర్యలే దీనికి కారణం.

పిల్లల క్షేమాన్ని గురించి, జెకోస్లావేకియా ఆరోగ్య కార్యకర్తలు అవలంబించిన పద్ధతు లేమిటి?

ముఖ్యంగా ఆసుపత్రివారు తీసుకున్న చర్యలు-వ్యాధి నివారణ సాధనలు, చికిత్సా పద్ధతులు, ఆరోగ్యసూత్రాలను అవలంబించేటట్లు చూడడం, అంటువ్యాధి రాకుండా, పిల్లల బయటి వాతావరణాన్ని, శరీర వాతావరణాన్ని బలం చేయుట. 1960 లో ఇటువంటి పనులు చేయుటానికి దేశంలో 5000 పిల్లల ఆరోగ్య కేంద్రాలు వున్నాయి. నూటికి 91 మంది శిశువులు, నూటికి 86 మంది పిల్లలు (మూడు సంవత్సరములలోపువారు) యీ వైద్యశిక్షలో వుంటారు. ప్రతి శిశువు సగటున సంవత్సరానికి 18 సార్లు చికిత్సచేయుట మరి పరీక్ష చేయుట మొదలగునుంది. ఇందులో 12 సార్లు అంటువ్యాధి నివారణలో పాయాలు అవలంబిస్తారు. ప్రతిశిశువు సగటున ఒక సర్వు 7 పర్యాయములు చూడడం సంభవిస్తుంది.

జెకోస్లావేకియా ఆసుపత్రులలో 20,000 మంచాలు పిల్లలకు కేటాయించారు. పాఠశాలలకు చెందిన ఆరోగ్యసంస్థ, 20 లక్షల మంది పిల్లలను పరీక్షిస్తుంది. వ్యాధి నివారణ పద్ధతులను అవలంబించడమే యీ సంస్థముఖ్య పని. వ్యాధి నివారణలుగాని, ఆ చికిత్సలుగాని 15 సంవత్సరములలోపు పిల్లలకు ఉచితం.

ఈ పిల్లల అంటువ్యాధులను అరికట్టడంలో అవలంబించే పద్ధతులలో ముఖ్యమైనవి కొన్ని - అంటువ్యాధులు రాకుండా రక్షణ టీకాలు (ఇనాక్యులేషను) వేయుట మే. ప్రతి శిశువుకూ వేసిన టీకాలను గురించి విపులంగా వ్రాసివుండడం వైద్యుల విధి.

పోలియోవ్యాధి

పోలియో వ్యాధి మన ప్రాంతంలో యీమధ్య అంటువ్యాధిగా రావటం అందరకు తెలిసిన విషయమే. ఇది శిశు పక్షవాత వ్యాధి. దీనిని గురించి వారు తీసుకున్న వ్యాధి నివారణా పాయాలు చూస్తే వారి శ్రద్ధ ఎంతో తెలుస్తుంది. ప్రతి సంవత్సరం వందలకొలది పిల్లలకు యీ వ్యాధి సోకుతూ వుండేది. అనేక మంది చనిపోతూ వుండేవారు, లేక జీవచ్ఛవములుగా తయారయే వారు. 1960 సంవత్సరంలో, 2 నెలలు — 15 సంవత్సరముల వయస్సుగల పిల్లలందరికీ రెండు దఫాలుగా పటిక సాబిను వాక్సిను నోటి ద్వారా యిచ్చారు. ఒక మోతాదును ఒక చెంచా సందదారనీటితో త్రాగించారు. 1960 మొదటి ఆరు మాసములలోను 61 మంది పిల్లలకు మాత్రమే పక్షవాతము వచ్చు పోలియో సోకింది. రెండవ అర్ధ సంవత్సరంలో ఒక్కరికి కూడా యీ వ్యాధి రాలేదు. (పక్కనవున్న పశ్చిమ జర్మనీ దేశంలో యీ వ్యాధి రావడం, చాలామంది మరణించడం జరిగింది.) రష్యా, హంగరీ, జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లికు దేశాలలో యీ పద్ధతి చాలాబాగా పని చేసింది.

పటిక పోలియో వాక్సిను మామూలు వాక్సిను కంటె బాగా పని చేస్తుందని ఈ ప్రయోగాలవలన తేలింది. పోలియో వ్యాధిరాకుండా చేయుటమే ముఖ్యమైన పద్ధతి. జన బాహుళ్యంమీద ప్రయోగించిన యీ పద్ధతి యితర దేశాలను కూడా ఆకర్షించింది. జపాను దేశంలో 1948 లో 275 మందికి, 1960 లో 5480 మందికి ఈ పోలియో వ్యాధి సోకింది. అందుచే జపాను నిపుణులు, రష్యా, జెకోస్లోవేకియా దేశాలను సందర్శించి, అక్కడి పద్ధతులు నేర్చుకొని, వాటిని తమ దేశంలో అమలు జరిపారు.

కోరింతదగ్గు (హూపింగుకాఫ్)

చాలా కాలమునుంచి కోరింత దగ్గు ఈ వ్యాధి ఒక ఆరోగ్య సమస్యగా తయారైంది. ప్రతిసంవత్సరం - 1949 నుండి 1957వరకు - మొత్తం అంటువ్యాధులలో ఈ కోరింతదగ్గు వలన నూటికి 36 మంది చనిపోయేవారు. 1958 సంవత్సరం నుండి కోరింతదగ్గు, డిఫ్తీరియా, ధనుర్వాతం (టెటనస్) ఈ మూడు వ్యాధులు సీరము యినాక్యులేషను యివ్వటం ప్రారంభించారు. దీని వలన నూటికి 87వంతుల పిల్లలకు రక్షణ ఏర్పడినది. ఇంతకు పూర్వం, లక్ష పిల్లలలో 400 మందికి ఈ వ్యాధిసోకగా, యీసీరము యింజెక్షనువలన ఇప్పుడు చాలావరకు అరికట్టబడింది. 1960 లో 7 వ వంతు మందికిమాత్రమే ఈ వ్యాధి సోకింది. మరణ సంఖ్య 13 రెట్లు తగ్గింది. క్లోరుఎంఫినికాల్ మందు సకాలంలో విరివిగా వాడటంవల్ల వ్యాధి చెడుగుణాలు నూటికి ఏ ఒక్కరికి మాత్రమో వచ్చేవి, డిఫ్తీరియా వ్యాధి కూడా, యీ సీరత్రయము వలన చాలా వరకు నివారింపబడినది. 1960 లో 1959 కన్నా నూటికి 50 పాళ్లు, 1955 కన్నా నూటికి 75 పాళ్లు యీ వ్యాధి మరణసంఖ్యతగ్గింది. ఇదే ప్రకారముగా పిల్లలకు ధనుర్వాత రక్షణ బాగా ఏర్పడింది.

క్షయ వ్యాధి

వ్యాధి నివారణ పద్ధతులు అవలంబించటంవలన, జెకోస్లావేకియాలో క్షయవ్యాధి చాలావరకు తగ్గింది. మొదటి యింజక్షను శిశువు జన్మించిన 4 రోజులనుండి 6 వారాలలోగా యిస్తారు. అవసరమైతే ప్రతి అయిదు సంవత్సరములకు, 30 సంవత్సరములు వచ్చేవరకు, వ్యాధి నివారణ యింజక్షను యిస్తారు. అలా నూటికి 98 మందికి యిచ్చారు.

అందులో నూటికి 85 మందికి రక్షణ ఏర్పడింది. 1959 లో లక్షలో 167 మందికి క్షయవ్యాధి సోకితే, 1960 లో 132 మందికి మాత్రమే వచ్చింది. ఈ వ్యాధి నివారణ పద్ధతులలో ముఖ్యమైనది ప్రతి వారి పూపిరితిత్తుల యక్స్-రే ఫోటో తీయటం, పరీక్ష చేయడం. అలాగే రోగులను, వారి మీద ఆధారపడిన వారిని గురించిగూడా అతి జాగ్రత్త తీసుకునేవారు. ఈ వ్యాధిలో ఆధునిక వైద్యంలో ఉపయోగించే, స్ట్రెప్టోమైసిన్, ఫాసు, అయిసొనియాజిడులను విరివిగా ఉపయోగించి, ఆరోగ్య మందిరాలలోను, ప్రదేశాలలోను వుండడంవలన, పిల్లలలో నూటికి ఏడుగురికో యీ వ్యాధిరావటం జరుగుతోంది. ఇంతకుపూర్వం నూటికి 90 మంది పిల్లలు యీ వ్యాధితో బాధపడేవారు.

మశూచి

జెకోస్లోవేకియాలో మశూచి వ్యాధి లేకపోయినా, మశూచి రాకుండా టీకాలు యివ్వడం, క్రమంగా జరుగుతోంది. 3 సంవత్సరాలలోపడిన పిల్లలందరకు యిస్తున్నారు. స్కార్లెటు జ్వరం: లక్ష పిల్లలలో సంవత్సరానికి 250 మందికి యీ వ్యాధి వస్తోంది. ఇంతవరకు ఈ వ్యాధినిఅరికట్టలేకపోయారు. కాని వ్యాధిని కనుక్కోడంలో తీసుకున్న ప్రత్యేక శ్రద్ధవలనవ్యాధివయ మైనవెంటనే గుండెజబ్బులు, కీళ్ళ వ్యాధులు చాలావరకు తగ్గినాయి. యీ వ్యాధిలో పెన్సిలిన్ విరివిగా వాడుతున్నారు. 1960 లో యీ వ్యాధి వలన నూటికి ముగ్గురు మాత్రమే చనిపోయారు.

మీజిల్సు (వేపపూత)

మీజిల్సు అనే ఆటలమ్మ జబ్బుకు వాక్సినుమందు తయారులోవుంది. లక్షమంది పిల్లలలో 500 కి యీవ్యాధి సోకుతుంది. ఆ మనిషి చిక్కిల్సవల్ల, వ్యాధిని అదుపులో వుంచారు. 1957 కన్న మరణసంఖ్య 1960లో సగానికి తగ్గింది.

లివరు అంటువ్యాధి

గడచిన మూడు సంవత్సరాలలో లివర్ వ్యాధుల సంఖ్య పెరిగింది. నివారణ పద్ధతులు అవలంబిస్తున్నారు. కాని అంతగా ఫలితమేమీ లేదు. చిన్నపిల్లలకు వస్తుంది. అందుకని పిల్లల ఆరోగ్యం వృద్ధి చేయుటానికి వైద్య సంస్థసహకారాలు వరకు ప్రయత్నిస్తున్నారు.

1911లో, అంటువ్యాధుల మరణ సంఖ్య, వ్యాధిసంఖ్య, పిల్లలలో చాలావరకు తగ్గినాయి. ఇవి వ్యాధి నివారణ ప్రయత్న ఫలితమే. కొత్త వాక్సిను పరిశోధనలలోను, తయారు చెయ్యటంలోను అంటువ్యాధి నివారణ సమస్య యిమిడివుంది. కొలది కాలంలో జెకోస్లోవియా ఆరోగ్యశాఖ, యితర అన్యదేశాలతో తులతూగగల వసతులన్నీ ఉన్నాయి.

(డాక్టరు వాకలావు వాకన్ వ్రాసిన వ్యాసాన్ని అనుసరించి)

డాక్టరు బి. వి. ఆర్. కుటుంబరావు,

ఎం. బి. బి. ఎస్. ఇండియన్ మెడికల్ అసోసియేషన్-విజయవాడ శాఖసభ్యులు.

డిస్ట్రిబ్యూటర్ల చిక్కులు

(6వ పేజీ తరువాయి)

వాత ప్రేక్షకుల అభిరుచిలో మార్పు వచ్చి, దాంతో ఫలితాలు వేరుగా వుంటాయి. ఇంకొ దురదృష్టకరమయిన విషయ మేమిటంటే ప్రదర్శనవలన వచ్చే రూపాయిలో నిర్మాతకు చెందేది 21 నయా పైసలు మాత్రమే.

మొదటిసుండి చివరవరకు, పూలపాన్పుమీద వున్నాడనుకొని పరీక్షపెట్టిన ఇరుకొక్కాని, ప్రతి దశలోనూ, అనేక రకాల ఇబ్బందులను గడిచి బయటపడ్డ డిస్ట్రిబ్యూటర్లగతి ఎప్పుడు ఆందోళనలోనూ, అలజడిలోనూ సడిపోవడమే.

ఒకవేళ అన్నీ బాగావుండి అనుకున్న రోజుకు చిత్రం విడుదలయితే సరసమైన మరతులు మీద దుంచి థియేటర్లను సంపాదించడం ఒక పెద్ద బ్రహ్మాండమయిన సమస్య. చాలమంది డిస్ట్రిబ్యూటర్లు అడ్డ థియేటర్లలో చిత్రాలను విడుదల చేయడంవలన పబ్లిసిటీ ఖర్చులతో బాటు అవసరంగా నష్టపడడమూ, లేక ప్రదర్శకులకు 60 శాతం ఇచి తాము 40 శాతం పుచ్చుకోవడమూ జరుగుతుంది. ఆ విధంగా ప్రదర్శకుల పని డిస్ట్రిబ్యూటర్‌కన్న మెరుగ్గా వుంటుంది.

డిస్ట్రిబ్యూటరు, నిర్మాణంలో మొదటినుండి పెద్దఎత్తున పెట్టుబడిపెడతాడు. చిత్రం ప్రారంభమయింతర్వాత ఎట్లావుంటుందో చూడకుండానే పెట్టుబడి పెడతాడు. నిర్మాత తన కవసరమయినంత సమయం తీసుకొని తన ఇష్టమొచ్చినట్లు చిత్రం తయారు చేసియిచ్చిందాకా ఆతను కాచుకొనికూర్చోవాలి. సరియైన పబ్లిసిటీ ఇవ్వాలి. థియేటర్లను సమకూర్చుకోవాలి. అన్నీ అయినతరువాత ఆఖరుకు 'అదృష్టం' సరిగ్గా వుండకపోతే ఇక డిస్ట్రిబ్యూటర్ల పరిస్థితి మరీ జాలిగా తయారౌతుంది. అతనికివచ్చే కొద్దిపాటి 15% కమిషన్ రాకపోగా ఆతడు పెట్టిన పెట్టుబడి ఒక సంవత్సరం గడిచినా తిరిగి చేతికిరాదు.

చిత్రానికి రోజులు సరిగా లేకపోతే డిస్ట్రిబ్యూటర్లతో తమకున్న అగ్రిమెంటు మరతులకు వేటికీ నిర్మాతలు కట్టుబడి వుండరు. తత్ఫలితంగా డిస్ట్రిబ్యూటర్ డబ్బు మొత్తం మునిగిపోతుంది. ఈ దశలో ప్రొడ్యూసర్ల అడ్రెసు ఇక డిస్ట్రిబ్యూటరుకు దొరకనే దొరకదు.

కాబట్టి డిస్ట్రిబ్యూషన్‌లోవున్న మెరుగేమీ లేదు. అందరు డిస్ట్రిబ్యూటర్లు తమ వ్యాపారాన్ని పెద్దపెట్టుబడుటతో ప్రారంభించి జాలరు. కాబట్టి లాభాలమీద, డబ్బు త్వరగా తిరిగివస్తుందనే ఆశతో వ్యాపారంలో దిగుతారు. డిస్ట్రిబ్యూటర్ కు తన డబ్బు పెట్టిన థియేటర్లలో దురదృష్టవశాత్తు ఒకటి రెండు బయటికి రావడంలో ఆలస్యం జరిగి, ఒకటి రెండు సిన్మాల డబ్బు చేసుకోలేకపోతే, మొత్తం పెట్టుబడికి విషమపరిస్థితులు ఏర్పడుతాయి. ఇక్కడితో వారు వ్యాపారం సాగించడం దుర్లభమయిపోతుంది.

డిస్ట్రిబ్యూటర్లకు మరికొన్ని చిత్రాలు తీసుకొనడానికి శక్తివుండదు. అంతకుముందే తీసుకున్న చిత్రాలను పూర్తిచేయించి విడుదల చేయలేదు.

ఇదీ నేటి డిస్ట్రిబ్యూటర్ల దురదృష్టకరమయిన స్థితి.

వాస్తవానికి ఈ పరిశ్రమలో కేవలం కళాకారులు, టెక్నీషియన్లు, స్టూడియోలు సహజంగా బాగా అభివృద్ధి అయే అవకాశాలున్నాయి. అలాగే ప్రదర్శకులుగూడా బాగుపడతారు.

కాబట్టి డిస్ట్రిబ్యూటర్ల మధ్య అక్రమమైన పోటీలు లేకుండా వుండటమే ఈ సమస్యకు ఒకే ఒక పరిష్కారం. నిర్మాతలు యోగ్యతా యోగ్యతలనుగురించి, శక్తి సామర్థ్యాలనుగురించి, తయారవుతున్న చిత్రం నాణ్యాన్నిగురించి పూర్తిగా సంతృప్తి కలిగిం తరువాతనే చిత్ర నిర్మాణానికి డిస్ట్రిబ్యూటర్ డబ్బు పెట్టాలి. కాని, ముందుకుముందుగానే చేయిజారి కూర్చోరాదు; డిస్ట్రిబ్యూటర్ల మధ్య సహకార, సయోగ్యతల వలన అవాంఛనీయశక్తులను రంగంమీదనుండి తొలగించడం సాధ్యమవుతుంది. డిస్ట్రిబ్యూటర్లు తమ మధ్య సమైక్యతి ద్వారా ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుకొని, నిర్మాతలుకూడా ఉన్నత ప్రమాణాలకు చెందిన చిత్రాలను తయారుచేసేలా చేస్తే, అప్పుడు వారి మధ్య సరియైన పోటీవుంటుంది; ప్రేక్షకులలో నీరియందు విశ్వాసం ఏర్పడుతుంది.

అప్పుడే నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య కూడా సరియైన సంబంధాలు ఏర్పడతాయి.

స్వీకారం

పది ఏకపాత్రాభినయ నాటికలు
రచన: పెమ్మరాజు వేణుగోపాల కృష్ణమూర్తి.
వెల రు. 3/-
ప్రచురణ: జయంతి పబ్లికేషన్సు
గోపాలకృష్ణోర్డు, విజయవాడ-2

శిరీష కుసుమాలు

రచన: శ్యామసుందరం
వెల: రు. 2-50
క్వాలిటీ పబ్లిషర్సు, విజయవాడ-2.

పశ్చిమ జర్మనీ విషప్రచారం

(3వ పేజీ తరువాయి)

గాంధీలను ఫ్రయుక్కొని "పోర్చుగీసులు చిన్నగోవా" అనే అందకత్తెను పొడుస్తున్నట్టు దూపెట్టారు. భారతదేశం మ్యాపులో గోవాను పోర్చుగీసులు స్థావరంగా చూపి, దానికింద పచ్చి నేరంకుశవాడీ, రాక్షసుడూ అయిన నెహ్రూ తన కెత్తిమీదవేసుకున్న అహింసా ముసుగును గోవా తీసివేసి నిజంగు బయటపెట్టినట్లు వ్రాశారు.

ఇదిదూచి అక్కడవున్న ఇద్దరు భారతీయ విద్యార్థులు "దుర్మార్గం - దుర్మార్గం"అంటూ కేకలువేసి అసమ్మతిగా బయటికి వచ్చేశారు.

వెనుకబడ్డ దేశాల అభివృద్ధి అంటే పశ్చిమ జర్మనీఅక్కసు

భారతదేశంగానీ, ఇటీవల స్వాతంత్ర్యం సంపాదించుకున్న తదితర దేశాలుగానీ త్వరితగతిని పారిశ్రామిక వంతమవడానికి ఇంకా పరిపక్వం కాలేదని పశ్చిమ జర్మనీ పెట్టుబడిదార్ల అభిప్రాయం.

"రేపుపొద్దున ప్రమాదకరమైన పోటీదార్లు కావచ్చునన్న వాస్తవాన్ని గమనించకుండా పరిశ్రమల్ని స్థాపించడంద్వారా లాభాలు కూడా బెట్టాలనుకోవడం దూరాలోచన లేని, దండుగమారి విధానం తప్ప మరేమీకాదు. క్రమబద్ధమైన పంపిణీ అనేది అదృశ్యమైన ప్రపంచంలో ప్రతివాడూ ప్రతిదాన్నీ తయారుచేసుకుంటూపోతే తెల్లవాడు తన జీవిత ప్రమాణంనిలబెటుకోవటమెలా?" అని పశ్చిమ జర్మనీలోని యూరపియన్ పెట్టి ప్రచారం కూడా చేశాయి.

"గాంధీ విగ్రహంపై నెహ్రూ అఘాయిత్యం"

భారత పైనికులు పైలీలను ఖూనీ చేసినట్లు, బలాయిల్లో ఉత్తపుణ్యానికి పొలాలను కాల్చివేసినట్టు, చిన్న పిల్లల్ని దంపినట్లు, ఆఫ్రికన్ స్త్రీలను మానభంగం చేసినట్లూ కట్టుకథల ప్రచారాన్తూ వుండేవి.

తూర్పు జర్మనీతో శాంతిసంధి చేసుకునే దేశాలకు దమ్ముడీకూడా ఆర్థిక సహాయం చేయమని పశ్చిమ జర్మనీ చాన్సెలర్ అడినార్ అనేసాక్షు బెదరిస్తూ వచ్చాడు.

భారత వ్యతిరేక ప్రచారంలోని విచిత్రాలు

పశ్చిమజర్మనీలో జరిగే భారత వ్యతిరేక ప్రచారమంతా అక్కడి పరిపాలకుల పర్యవేక్షణక్రిందే జరుగుతున్నది.

ఎంతసేపూ నెహ్రూనీ, భారత ప్రజలనీ ఆడిపోస్తూ, తప్పితే మొరార్జీ దేశాయివంటి వాళ్ళనుమాత్రం ఒక్క మాటకూడా అనరు. పైగా ఆయన్ని ఆకాశానికెత్తి ప్రశంసిస్తూ వుంటారు. అలాగే స్వతంత్రపార్టీ, జనసంఘం వగైరా అభివృద్ధినిరోధక పక్షాలన్నా వారికి అమితమైన అభిమానం. భారత దేశంలో జనరల్ ఎన్నికలు జరుగుతున్నప్పుడు పశ్చిమజర్మనీ పత్రికలు వ్రాసినవ్రాతలే ఇందుకు తార్కాణం.

భారత దేశాన్నీ, భారత ప్రధానినీ కించపరిస్తూ పశ్చిమ జర్మనీలో యింతతంతు జరుగుతుండగా, అక్కడవున్న భారత దౌత్యవర్గాలు ఏమి చేస్తున్నాయో భారత ప్రజలు నిలదీసి అడగాలి. ఈ వ్రాతలూ - సంగతులూ ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వానికి తెలియజేస్తున్నారా? భారత దేశంమీదా, భారత ప్రధానిమీదా యిటువంటి దుష్టప్రచారం చేయకూడదని ఎన్నడైనా అసమ్మతి తెలియజేశారా?

(న్యూఏజ్ నుంచి)

చిత్రజగత్తు

(5వ పేజీ తరువాయి)

స్పష్టమైన సూచన చేసి పెద్దెత్తున విచారణ జరిగేది.

మనుషుల ప్రాణాలు తీయటానికి తయారయే ఈ సామగ్రి గురించి తీసుకున్న శ్రద్ధలో ఎన్నోవంతు ఆహార పదార్థాలను గురించి ఈనాడు తీసుకుంటున్నామో ఊహించ సాధ్యం కాకుండా ఉంది. ఇది ఈ నాటి నాగరికతకు లక్షణంగా కనిపిస్తుంది. "యుద్ధాలు వస్తేతప్ప శాస్త్ర, సాంకేతిక జ్ఞానాలు ముందడుగు వేయవు." అన్నది ఈ నాడు కూడా నిజమని నిరూపించటానికి పెట్టుబడిదారీ నాగరికత ప్రయత్నిస్తున్నది.

కాని ధనార్జన ఉత్తమోత్తమ మానవధర్మంగాగల ఈ నాగరికతను తుదముట్టించకపోతే నాగరికత పేరిట నిండుప్రాణాలు బలికావడం తప్పదు అందుకే ఈ నాగరికత అణ్వస్త్రాలతో యుద్ధానికి తహతహలాడిపోతోంది. ట్రాఫిక్ చావులూ, విషాహారపు చావులూ ఈ నాగరికత చిరుతిండికింద కూడా చాలవు. క్రిమి ప్రయోగాలూ, హైడ్రోజన్ బాంబు ప్రయోగాలూ చేసి కోట్లాది జనాన్ని నిర్మూలిస్తేగాని ఈ మహాకాంక్షి ఆరితీరదు.

"సోషలిస్టు వ్యవస్థ" అని అరిచే మన ప్రభుత్వం ఈ మహాశక్తికి ఎందుకు నీరాజనాలిస్తున్నదో, ఈ "సోషలిస్టు" ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలమీద ఎందుకు తగినంత లక్ష్యంలేదో అర్థం కాకుండా వున్నది. సోషలిస్టు నాగరికతకు పునాది జీవితంమీద ఆదరభావమూ, ప్రాణబలిమైన ఏకగింపూనూ. ఈ భావాలు ప్రభుత్వంలో బలంగా ఉండటమేగాక ప్రజలలో కూడా వ్యాపించేటట్టు చెయ్యాలి. అందుకు తగిన మార్గాలు ఆలోచించాలి.

అక్షరతూణీరం

మహా మేధావి దృష్టిలో మానవాళి భావి

"వ్యక్తికి గతంలో ఎన్నడూ లేని శక్తులు ఇప్పుడు మీకు విజ్ఞానం ద్వారా చేకూరివున్నాయి. ఈ శక్తులను సక్రమంగానైనా వాడవచ్చును. అక్రమంగానైనా వాడవచ్చును. మానవులంతా ఏక కుటుంబమనీ, మన కందరికీ సుఖ దుఃఖాలు సమిష్టిగానే ఉండాలనీ గ్రహించగలిగినట్లయితే, మీరు ఈ శక్తులను సరిగా వాడుక చేసినట్లు. అధిక సంఖ్యాక ప్రజల దృష్టితిని ఆధారం చేసుకొని సుఖంగా జీవించే అల్పసంఖ్యాక వర్గానికి కాలం తీరిపోయింది. ఆ రోజులు గడచిపోయాయి."

ఈమాటలు మానవాళితో అంటున్న వ్యక్తి పసుంద రాజకీయ నాయకుడు కాదు నైతిక నియంత కాదు ఈశ్వర సందేశహరుడైన ప్రవక్త కాదు. మరి ఎవరు? ఒక ఉన్మాదా? ఉన్మాది అవునో కాదోగాని ఉన్మత్తుడైన ఒక దార్శనికుడు. లేదా తాత్వికుడు. జనన మరణ రహస్యాలను గురించి సామ్యభావనకు అతీతమైన సంకీర్ణ అధిభౌతిక పూహాపోహాలను దురోహకమైన పదజాలంలో బిగించి చెప్పినవాడే నిజమైన

శ్రీరమణారెడ్డి

వేదాంతి కానక్కరలేదు. బ్రహ్మజ్ఞానే కానక్కర్లేదు. సామాన్యుల సుఖదుఃఖాలను అసామాన్యంగా ఊహించి స్పష్టంగా పరిశీలించి వచించగలిగితే చాలు. ఆధ్యాత్మ, పెట్రాండ్ రస్సెల్‌కు తాత్వికబిరుదాన్ని ఎర్పరా నిరాకరించనుకొంటాను.

పెట్రాండ్ రస్సెల్ సజీవయోగ మహామేధావులలో లెక్క. విజ్ఞాన శాస్త్రాన్నీ లౌకిక తత్వాన్నీ కొనగుట్టగా తనచిన దిట్టి అంటారు. బిగ్ స్లీప్, వైట్ హెడ్ వంటి సుప్రసిద్ధ గణిత శాస్త్ర వేత్తలకు సరిబంతిగా పేరు పడ్డాడు. గణిత శాస్త్రంలో సూత్రకారా (ప్రభువు కాగలిగితే తత్వశాస్త్రంలో భాష్యకార (ప్రభువు కాగలిగాడు. దళాధిక (గంథకర్త.

నోబెల్ ప్రైజ్ పొందిన మనీషి. మొదటినుండీ దేశీయ అంతర్జాతీయ రాజకీయాలలో ప్రత్యక్ష భాగస్వామిత్వంలేకున్నా, గాఢమైన ఆసక్తిని మూటగట్టుకున్నాడు. ఇంగ్లాండుకు 19 వశతాబ్ది ప్రధాన మంత్రులలో ఒకరైన లార్డ్‌జాన్ రస్సెల్ మనుమనికి ఈ ఆసక్తి ఉండటం అసహజమేమీ కాదు. సంపన్న భూస్వామ్యవంశంలో పుట్టి, నవయువ్వన దశలోనే గాఢ తత్వాత్మగూడా సోషలిజం గురించి కొంత అధ్యయనం సంపాదించాడు. మొదటినుండీ కమ్యూనిజ మంటేగా సోవియట్ రష్యా అంటేగా తనకు ఇంతలో అంతలో అవిశ్వాసం ఉన్నా, ఇంగ్లాండులోని ఫేబియన్ సోషలిస్టులైన బెర్నార్డ్‌షాకంటివాళ్ళకి సన్నిహితుడై ఉండేవాడు. మొదటిప్రపంచ యుద్ధాన్ని వ్యతిరేకించి, ఈవ్యతిరేకతను బాహాటంగా ప్రకటించిన "చేరానికి" చెరపాలన్యాయం ఇప్పుడుఅణ్వాయుధ నిషేధ విషయమై మరొకసారి చెరకు పోవలసి వచ్చినా, దారాపు 90 సంవత్సరాల ముదిమిలోకూడా అంగుళమైనా వెనకాడలేదు. లార్డ్ రస్సెల్ రాజకీయంగా "లిబరల్" అభిప్రాయాలు కలవాడు. బిబిసి (బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్, (బి. బి. సి.) వారు నిర్వహించిన ఇంటర్వ్యూలో (ప్రస్తుత పార్లమెంటరీ లేబరు పార్టీ సభ్యుడైన బియాట్ ప్రచ్ఛన్నకుడు కాగా, లోకంలోని అనేక సమస్యలను గురించి రస్సెల్ వ్యాఖ్యానాలు చేశాడు. అవన్నీ కలిపి "బెర్ట్రాండ్ రస్సెల్ స్పీక్స